# విలేకరులు కావలెను

ప్రజాజ్యోతి దినపత్రికలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పత్రిక రంగంలో అనుభవంతో పాటు, వ్యాసరచనలు రాయగల విలేకరులు కావలెను, అనుభవంగలవారితో పాటు కొత్తగా పత్రిక రంగంలోకి రావాలని అనుకునే వారికి అవకాశం ఇవ్వబడును.

| ఎడిటర్ | ప్రజాజ్యోతి దినపత్రిక | కరీంనగర్ ఇంచార్జ్ |
|---|---|---|
| శ్రీనివాస్ రెడ్డి | (సీఈఓ):యం బిక్షారెడ్డి | సి హెచ్. మహేందర్, |
| 9440231967 | 7989694528, | 9032777049 |

పైనా తెలిపిన నెంబర్లను సంప్రదించగలరు



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

ఆదివారం 16-6-2024 పేజీలు : 4


# 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

- విద్యారంగ మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. - పాఠశాలల్లో ఉచిత కరెంట్ ఇవ్వాలి

- పాఠశాలల పరిశుభ్రత పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి - నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, జూన్15(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు పున ప్రారంభం కాగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలు,ఉన్నత పాఠశాలలు 5 మండల విద్యాధికారి లతో, ఎంపీడీవోలతో లు మున్సిపల్ కమిషనర్లు, అన్ని ప్రాథమిక పాఠశాలలు హెడ్ మాస్టర్ లతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు..హుజురాబాద్ నియోజకవర్గంలో పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు...విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడు వారి జీవితం మారతుందని,రాష్ట్రం లో గత సంవత్సరం మన జిల్లా లో హుజురాబాద్ నియోజకవర్గంలో పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు..అభివృద్ధిలో విద్యలో ఏ రంగంలో అయినా హుజురాబాద్ అగ్రగామిగా నిలుస్తూ వస్తుందన్నారు..హుజురాబాద్ లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాల మెరుగైన వసతులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుకుందాం అన్నారు..కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా మన ఊరు మనబడి కార్యక్రమాన్ని కొనసాగించాలని కోరారు.. కొత్తగా వచ్చిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వం స్కూళ్లలో ఇచ్చిన మాట ప్రకారం పారిశుద్య సిబ్బందిని, ఉచిత కరెంటు ఇవ్వాలని ముఖ్యమంత్రి కి సూచించారు...డీఎస్సీలో 25వేల ఖాళీలు నింపుతామని చెప్పి 11వేల ఖాళీలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 25 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...స్కూలు ప్రారంభమైన సందర్భంగా వర్షాకాలంలో వచ్చే సమస్యలను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో మరమ్మతు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు...తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి. కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అందుతున్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి ఉంటుందని అన్నారు..గత సంవత్సర హుజురాబాద్ నియోజకవర్గం పదో తరగతి ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మొదటి స్థానంలో నిలవాలని



అందుకు అందరం కృషి చేయాలని అధికారులని,తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చెర్మైన్ కనుమళ్ల విజయ- గణపతి ,మున్సిపల్ చెర్మైన్ గందె రాధికా- శ్రీనివాస్ ,ఎంపీపీ రాణి - సురేందర్ రెడ్డి ,జడ్పీటీసీ బక్కారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సీ.ఎండీ మార్పు జరిగిన అధికారుల మార్పు జరగదా..?

## - భాజపా మండలాధ్యక్షుడు మోల్కూరి శ్రీనివాస్



**రామగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థలో సీ.ఎండీ మారిన సుదీర్ఘ కాలం నుండి ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల మార్పు జరగడం లేదనీ, వారినీ వెంటనే బదిలీ చేయాలనీ భాజపా మండలాధ్యక్షుడు మోల్కూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత కొన్ని సంవత్సరాలుగా ఒకే స్థానంలో విధులు నిర్వహిస్తూ ఎలాంటి బదిలీలు లేకుండా బీకొందరు అధికారులు కంపెనీలో తిష్ట వేసి కూర్చున్నారన్నారు. సింగరేణి సంస్థలో మూడు నుండి ఐదు సంవత్సరాల తర్వాత పనికాలంలో తప్పనిసరిగా బదిలీ చేయాలని నిబంధన ఉన్నా, కొందరి అధికార పార్టీ గుర్తింపు సంఘాల నాయకులతో కుమ్మక్కై వారి అండదండలతో ఒకే సంవత్సరంలో సూర్యగ్రహ కాలం పనిచేస్తూ, సంస్థ పాలసీలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఒకే కుటుంబం.. ఒకే గమ్యం ..ఒకే లక్ష్యం.. అనే సింగరేణి నినాదాన్ని ఉన్నతాధికారులు అపహాస్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారుల బదిలీలు వెంటనే చేయాలని లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు బిజెపి సెంటనర్ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన

# బీజేపీ నేత ఎగ్గెటి హరీష్

**జమ్మికుంట,జూన్15(ప్రజాజ్యోతి):**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఎగ్గెటి హరీష్ శనివారం ఢిల్లీ లోని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఆయన కార్యాలయం లో కలిసి శాలువాతో సన్మానం చేసారు.ఇటీవల కేంద్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కరీంనగర్ కు చెందిన తనలాంటి సామాన్య కార్యకర్తను కేంద్ర కార్యాలయం కలవడానికి అవకాశం కల్పించినందుకు హరీష్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# విద్యార్థులకు పుస్తకాల మోత... తల్లిదండ్రులకు ఫీజుల వాత

### అన్నం ప్రవీణ్ - కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి



**జమ్మికుంట, జూన్15( ప్రజాజ్యోతి):** ప్రభుత్వ నిబంధనలను జీవోలను పెడచెవిన పెడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను తల్లిదండ్రులను తీరని నష్టానికి గురి చేస్తున్నాయని జమ్మికుంట మండల విద్యాధికారి కి కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి అన్నం ప్రవీణ్ ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యా కమిటీ సమక్షంలో ఫీజులను నిర్ణయించాలి తప్ప, లాభార్జనే ధ్యేయంగా, వారి ఇష్టారాజ్యంగా ఫీజులు నిర్ణయించారు అన్నారు.. ఈ ప్రైవేట్ విద్యా సంస్థలు.ప్రభుత్వ అనుమతి లేకుండా సీబీఎస్ఈ, ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ కరికులం అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేస్తూ వారి పాఠశాలలో చేర్చుకొని కనీస ప్రమాణాలు పాటించకుండా అర్హత లేని సిబ్బందిచే బోధిస్తూ నాణ్యతలేని విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.. ప్రైవేటు విద్యాసంస్థలు బుక్ స్టాల్ లతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులకు నష్టం చేసే ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని తెలియజేశారు.. విద్యార్థుల ఫీజు దగ్గ నాణ్యమైన విద్య, అందించే మౌలిక సదుపాయాలు లేవని ప్రశ్నించారు.. కాలం చెల్లిన పాఠశాల వ్యాన్లను ఉపయోగిస్తూ అనుభవం లేని డ్రైవర్లను నియమించి ఆ వ్యాన్లలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు.,విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులకు అందించాల్సినటువంటి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులు, హెచ్ఐవి, బాధిత వర్గాల విద్యార్థులకు 25% పాఠశాల కోటాలో ఉచిత విద్యను అందించాల్సి ఉన్న ఎందుకు అందించడం లేదని తక్షణమే దానిమీద వివరణ ఇవ్వాలని అడిగారు..ప్రభుత్వ జీవోలను పాటించేలా ప్రభుత్వ నిబంధనలను ఆచరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే తదుపరి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు అన్నం ప్రవీణ్ తెలిపారు..ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి బిజిగిరి శ్రీకాంత్, గైకోటి రాజు, బుడిగె శ్రీకాంత్, కారింగుల రాజేందర్, పచ్చిమట్ల భాను, దిలీప్, పోతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ కార్యాలయంను సందర్శించిన బీజేపీ అధ్యక్షులు

### ప్రజలకు రుణపడి ఉండాలని సూచించిన బండి సంజయ్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షులు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయంను సందర్శించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కు పూల బొకే ఇచ్చి,శాలువాతో సన్మానం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత అత్యున్నత బాధ్యతాయుతమైన శాఖ ను కేటాయించడం పై కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల అధ్యక్షులు సంజయ్ తో పేర్కొన్నారు.ఇలాంటి గౌరవాన్ని కల్పించిన పార్టీ జాతీయ నాయకత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా,తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంజయ్ ను కలిసిన వారిలో సైదాపూర్, తిమ్మాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట,హుజురాబాద్ పట్టణం,మానకొండూర్,చిగురుమామిడి,కమలాపూర్ మండలాల



అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,సుగుర్తి జగదీశ్వరాచారి,జీడీ మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,గంగిశెట్టి రాజు,రాపాక ప్రవీణ్,పైడిపల్లి శ్రీనివాస్,కట్కూరి అశోక్ రెడ్డి లతో పాటుగా ఎగ్గెటి హరీష్,కోట శ్రవణ్ రెడ్డి, మల్లారెడ్డి, అక్కతి వాసు ఉన్నారు.

# నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పేదలకు పంపిణి చేయాలి

### బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వేంటనే పంపిణి చేయాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేదలకోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హత కలిగిన దారిద్ర్య రేఖ కు దిగువన ఉన్న పేదలందరికి వెంటనే పంపిణి చేయాల్సిన తక్షణ కర్తవ్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన ఉందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితం అయ్యిందని కొట్లాది రూపాయల ప్రజా



ఇండ్లకు రాజకీయ జోక్యం తో హోర్డులు కాని వారికే అందాయని నిర్మించిన ఇండ్లు కూడా కాంట్రాక్టర్ల లోపంతో నాణ్యత లేకుండా పోయి భారీ వర్షాలు కురుస్తే ఇంట్లో కూర్పోవడానికి వీలు లేకుండా ఊరుస్తున్నాయని,ఎప్పుడు కూలి పోతాయో తెలియని పరిస్థితి ఉందని అన్నారు.నూతనంగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గృహలక్ష్మి పేరుతో ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తామని ప్రకటించి గ్రామాల్లో దరఖాస్తులు తీసుకున్నారని ఇప్పటికి వాటి పురోగతి లేదని ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా రాష్ట్రంలోని ఇండ్ల

ధనంతో నిర్మించిన ఇండ్లు పంపిణీ చేయకుండా ఉండడం వల్ల నిరుపయోగంగా ఉండి అసంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయని, పోకిరిల చేష్టలతో కిటికీలు దర్వాజలు పూర్తిగా ధ్వాంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంపిణి చేసిన ఇండ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు వేంటనే ఇండ్లు మంజూరు చేయాలని అలాగే గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్లను వెంటనే పంపిణి చేయాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఖనిలో మానవ మృగం దిష్టి బొమ్మ దహనం



**గోదావరిఖని , జూన్ 15 (ప్రజాజ్యోతి)**
ముక్కు పచ్చలారని చిన్నారి పై లైంగిక దాడికి పాల్పడటం అమానుషమని సీతారామ సేవ సమితి, ఫైట్ ఫర్ బెటర్ సొసైటి స్వచ్ఛంద సంస్థ మండిపడ్డాయి.శనివారం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మానవ మృగం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు గోలివాడ చంద్ర కళ,ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా గంజాయి మత్తులో ఓ మానవ మృగం రెచ్చిపోయి కామ క్రీడలు తీర్చుకున్న ఘటన పెద్దపల్లి జిల్లా జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.పొట్టచేత పట్టుకొని ఉపాధి కోసం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలానికి చెందిన దంపతులు పెద్దపల్లి జిల్లా సుల్తాన్ బాద్ కట్నాపల్లిలోని ఒక రైస్ మిల్లు లో పనిచేస్తున్నారని, వీరికి ఇద్దరు కుమార్తెలు ఉండగా సమీప రైస్ మిల్లు లో హమాలిగా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలి అయిన వినోద్ మాజ్జి ఆరేళ్ల చిన్నారి పై అత్యాచారం చేసి హత్య చేయడం సిగ్గు చేటని మండి పడ్డారు. అతడిని జనసమూహంలో ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. పక్క దేశాలలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన శిక్షలు వేస్తూ పునరావృతం కాకుండా ఉండే చట్టాలు అమలు చేస్తుంటే మన దేశంలో అలాంటి చట్టాలు అమలు చేయకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే చర్యలు తీసుకోవాలని,చిన్నారి కుటుంబానికి రైస్ మిల్లు యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని,తండ్రికి ఉద్యోగం కేటాయించాలని, కామాంధున్ని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, మేడగోని స్వప్న, మందల రమాదేవి, జీ.సరిత, లక్ష్మీ, పిట్టల చంద్రకళ, బోగే లత, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉద్యక్షులు రేణికుంట్ల నరేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వర్షాలు కురువాలని కప్ప తల్లి ఆట

### నెల రోజులు గడుస్తున్నా జడలేని వాన



**జమ్మికుంట, జూన్15(ప్రజాజ్యోతి):** వర్షకాలం మొదలై సుమారు నెలరోజులు గడుస్తున్న ఇప్పటి వరకు వాన జాడలేదు రైతులు పత్తి విత్తనాలు పెట్టి వాన రాక కోసం వెయ్యి కండ్ల తో వానరుడు కరుణించాలని తొలకరి వాన కురవాలని ఆశతో ఎదురుచూ స్తున్నారు. జమ్మికుంట మండల అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడారు..ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ పెట్టిన విత్తనాలు మొలకెత్తక రైతులు నష్ట పోతున్నారని, రైతు క్షేమంగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.. పూర్వకాలంలో పెద్దలు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడేవారని అదే తీరున జమ్మికుంట ఫర్టిలైజర్ వీదిలో కప్పతల్లి ఆట ఘనంగా నిర్వహించారు.. ఈ కప్పతల్లి ఆటతోనైనా వర్షాలు విరివిగా కురవాలని ఆకాంక్షిస్తూ వరుణ దేవుని వేడుకున్నారు..ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు వోల్లాల మురళి, యాదగిరి, సంపత్, దొడ్డి రాజు , చిరంజీవి, శ్రీనివాస్, సురేష్, రాజు కుమార్, నరేష్ , రాజు,శ్రీకాంత్, రాజేష్ ,సంతోష్, ఐలయ్య, రాజకుమార్ ,రాజు, కుమారస్వామి , సుమంత్, సంతోష్, పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలి

**-జిల్లా కలెక్టర్ కువినతి పత్రం అందజేసిన యూనియన్ నాయకులు**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత కరోనా కాలం నుండి జర్నలిస్టులకు జీత బత్యాలు లేక ఆర్థికంగా వెనుకబడి అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటు న్నారని తెలిపారు. వచ్చిరాని లైన్ అకౌంట్లు , జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే ఈ పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య సమస్యలు మరింత భారమవుతున్నాయ న్నారు. ప్రభు త్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోలన్నా రు.ప్రైవేటు విద్యాసంస్థలలో 100 శాతం ఫీజు రాయితీ అందించాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయందర్, చట్ల శంకర్, రాజకుమార్, సతీష్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ యోజన రైతులకు ఓ వరం

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, జూన్15(ప్రజాజ్యోతి):** రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి యోజన ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 18న ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం నేపథ్యంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో వర్చువల్ గా జరిగే ప్రోగ్రాం ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్చువల్ గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర జల, రైల్వే సహాయక మంత్రి వి సోమన్న హాజరవుతారని తెలిపారు. జమ్మికుంటలో జరగబోయే కార్యక్రమాన్ని రైతులందరూ విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా 17వ విడుత కిసాన్ సమ్మన్ నిధి యోజన నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇన్స్టాల్మెంట్ కు సంబంధించిన ఫైల్ పైనే మూడోసారిగా ప్రధానమంత్రి మోడీ సంతకం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు...ప్రస్తుతం ఖరీఫ్ సమయం ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడికి ఇది బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు రావు, ప్రభాకర్, అనిల్ ప్రశాంతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా కిషన్ మోర్చా మాడుగుల సమ్మిరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, పల్లపు రవి, దొంతల రాజకుమార్, పరిపెల్లి కొండల్ రెడ్డి, కైలాసకోటి గణేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటుకల స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# గెలిచిన సంఘాల వైఖరితోనే గుర్తింపు ఆలస్యం

**- అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి - సిఐటియు ప్రధాన కార్యదర్శి నరసింహారావు**



**గోదావరిఖని , జూన్ 15 (ప్రజాజ్యోతి)**
సింగరేణి గుర్తింపు ఎన్నికలలో గెలిచిన కార్మిక సంఘాల వైఖరి వాళ్లే సంస్థ గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు మంద నరసింహారావు ఆరోపించారు.శనివారం అర్జీ1 జీడికే2అండ్2ఏ ,ఎస్%ఉ%పిసి పరేడ్,11ఇంక్లైన్ లో కార్మికులను కలిసి వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి నిర్వహించిన ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి కాంగ్రెస్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు నాలుగు సంవత్సరాల గుర్తింపు కాలపరిమితి కోరుతూ లేఖ రాయడం వల్లనే గుర్తింపు పత్రం ఆలస్యం అవుతుందని విమర్శించారు. ఒకవైపు లేబర్ కమిషనర్ రెండు సంవత్సరాల కాల పరిమితి తో ఎన్నికలు నిర్వహించారని, నాలుగు సంవత్సరాలు కావాలని ఎందుకు లేఖ రాయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఎక్కువ కాలపరిమితి గుర్తింపు ఉంటేనే యాజమాన్యానికి అనుకూలంగా ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారం తొందరగా కావాలనే ఉద్దేశంతో తాము రెండు సంవత్సరాలు పరిమితి కావాలని పట్టుబట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు లేబర్ కమిషనర్లు రెండు సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు.నాలుగు సంవత్సరాలు కావాలని కోరడం అధికార దాహానికి నిదర్శమన్నారు. అందుకే సిఐటియుగా అన్ని యూనియన్లతో సంతకాల సేకరణ చేసి లేబర్ కమిషనర్లకు,యాజమాన్యానికి కూడా రెండు సంవత్సరాల కాలపరిమిత గుర్తింపు పత్రం ఇవ్వాలని ఇచ్చామన్నారు.టీబీజీకేఎస్ గెలిచినప్పటినుండి అటకెక్కిన స్ట్రక్చర్ సమావేశాలను ఏఐటీయుసీ అయినా కొనసాగిస్తుందనుకుంటే గుర్తింపు పత్రం తీసుకోకుండా గుర్తింపు సంఘం హెూదాలో కొనసాగుతూ అన్ని కార్యక్రమాలకు హాజరవుతుందని ఏ దేవ చేశారు.కార్మికుల సమస్యలను అడిగితే గుర్తింపు పత్రం రాలేదని యాజమాన్యం పైకి సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని నరసింహారావు మండిపడ్డారు. సిఐటియుగా అనేక సమస్యలపై ప్రతిసారి వినతి పత్రాలు ఇస్తూ ముందుకు పోతూ యాజమాన్యంపై గెలిచిన సంఘాలపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నామని ,అందులో భాగంగానే నేడు వయసు పెంపు సర్కులర్ వచ్చిందన్నారు. దానితోనైనా విజిలెన్స్ కేసుల వల్ల ఇబ్బంది పడుతున్న వారికి ఉద్యోగ అవకాశం కలిగేలా అధికారులు చూడాలన్నారు.పరీక్షల నిర్వహణలో కూడా మార్పులు చేయాలని తాము మొదటి నుంచి పట్టుబడుతున్నామని, పరీక్ష నిర్వహణ తేదీలను నోటిఫికేషన్ ఇచ్చిన రోజే తెలుపాలని,ప్రశ్నాపత్రం కూడా అభ్యర్థులకు ఇచ్చి కీ పేపర్ విడుదల చేయడం వల్ల పరీక్షలు పారదర్శకంగా నిర్వహించినట్లు ఉంటుందని, యాజమాన్యం అలా చేయకపోవడం వల్ల పరీక్షలు నిర్వహణపై అనుమానం తలెత్తేల చేస్తున్న తీరును యాజమాన్యం మార్చుకోవాలని కోరారు. ఇప్పటికైనా రెండు సంవత్సరాల గుర్తింపు పత్రం తీసుకొని. ఐటి మాఫీ పలు క్యాడర్ స్కీముల మార్పు మారుపేరు వంటి సమస్యల పరిష్కారానికి యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని,లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీ1 బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, కారం సత్తయ్య, సానం రవి, పి శ్రీనివాసరావు, వంగళ రాములు, ఏ .శంకరన్న, పి. సమ్మయ్య, టి. శ్రీనివాస్, కుమార్, పి శ్రీనివాస్, బొంకూరు సురేష్, కొమరయ్య, జంగాపల్లి మల్లేష్, కుమార్, పాల్గొన్నారు.

# శ్రీశ్రీ స్ఫూర్తితోనే సామాజిక మార్పు

**ప్రభుత్వ నిర్బంధాలను దీటుగా ఎదుర్కొన్న మహెూన్నత కవి**

**ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ,అరుణోదయ రాష్ట్ర నాయకులు అబేద్నేగో**



**గోదావరిఖని , జూన్ 15 (ప్రజాజ్యోతి)**
విప్లవ కవి శ్రీశ్రీ కవితల స్ఫూర్తితోనే సామాజిక మార్పు సాధ్యమని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,అరుణోదయ రాష్ట్ర నాయకులు అబేద్నేగో ఆన్నారు.శనివారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో విప్లవ కవి శ్రీశ్రీ 41 వ స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కావ్యాలను రాస్తూ, కంచు కంఠంతో గళమెత్తిన శ్రీ శ్రీ వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. శ్రీ శ్రీ కవిత్వం సామాజిక మార్పుకు మార్గాన్ని సుగుమం చేసిందని, శ్రమ, సౌందర్యం గొప్పదనాన్ని కవిత్వం, పాటలతో ప్రపంచానికి తెలిపిన ప్రజా కవి శ్రీశ్రీ అని కొనియాడారు.కుదిరితే పరిగెత్తు. లేకపోతే నడువు, అది కూడా చేతకాకపోతే పాకుతూ పో, ఒకచోట అలా కదలకుండా ఉండిపోకు,ఉద్యోగం రాలేదని వ్యాపారం దెబ్బతిన్నదని స్నేహితులు మోసం చేశారని, ప్రేమించిన వారు వదిలి వెళ్లిపోయారని అలా ఉండిపోతే ఎలా? సృష్టిలో చలనం ఉన్నది ఏది ఆగి పోకూడదు.కనుక మనిషి నిరాశ నిస్పృహలతో ఆగిపోకుండా నిత్యం శ్రమించాలని శ్రీ శ్రీ బోధించారని వారు అన్నారు.కన్నీళ్లు కారిస్తే కాదు. చెమట చుక్కలు చిందిస్తేనే చరిత్ర రాయగలమని తెలుసుకో అనే విషయాన్ని గుర్తు చేశారన్నారు.ఈ పుడమి మీద అనేక రకాల జీవులు జీవిస్తున్నాయని, మనిషి జీవితానికి ఒక సార్థకత ఉందని అందుకే నేటి ప్రపంచంలో మన కర్తవ్యాలను నిర్దేశించు కోవాలని వారు సూచిస్తూ అనేక రచనలు చేశారని యాది చేశారు. మనది ఒక బతుకేనా కుక్కల వలె, నక్కల వలె-మనది ఒక బతుకేనా సందులలో పందులవలె అంటూ సమాజాన్ని అర్థం చేసుకొని ఆలోచించే సామర్థ్యం కలిగిన మనం మంచి చెడులను విశ్లేషించుకొని ముందుకు సాగాలని శ్రీశ్రీ వెన్ను తిట్టాడని వారు తెలిపారు.తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన శ్రీశ్రీ ని నాటి ప్రధాని ఇందిరా గాంధీ నిర్బంధించినప్పటికి ,కవిత్వానికి సంకెళ్లు విధించాలని ప్రయత్నించిన, ఛేదించి, శ్రామిక జన పక్షాన నిలిచిన శ్రీ శ్రీ ప్రజా కవులకు,కళాకారులకు ఆదర్శమని కొనియాడారు.అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని,అవహేళనలను అధిగమించి ప్రజా కవిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.అరుణోదయ జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న అధ్యక్షతన ఈ సభలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఎం. దుర్గయ్య,ఎం.కొమరయ్య,ఐ.సాంబయ్య,అరుణోదయ కాసర్ల మల్లేశం,జనగామ రాజన్న, బానేష్,శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## జాతీయ విద్యలో దివ్యజ్ఞాన, ఆధ్యాత్మిక చైతన్యానికి

# కృషి చేసిన మహనీయులు శ్రీ అరవిందులు

**- కరీంనగర్ పారమిత విద్యాసంస్థల చైర్మెన్ ఇ.ప్రసాదరావు ఉద్బోధ**

**- కరీంనగర్ లో అరబిందో సొసైటీ స్థల సేకరణకు, భవన నిర్మాణానికి కృషి**

**- శ్రీ అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా శిబిరం ప్రారంభోత్సవం**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
నూతన జాతీయ విద్యావిధానం-2020 అమలులోకి వచ్చిందని, దివ్యజ్ఞాన, ఆధ్యాత్మిక, సృజనాత్మక నైపుణ్యాలతో ఈ విద్యా విధానాన్ని రూపొందించారని, 120 సంవత్సరాల క్రితం మహర్షి, స్వాతంత్ర్య సమర యోధులు అరవిందులు ఇదే విధానాన్ని నాడు సూచించారని కరీంనగర్ పారమిత విద్యాసంస్థల అధినేత, ప్రముఖ విద్యావేత్త ఇనుగంటి ప్రసాదరావు అన్నారు. శనివారం కరీంనగర్ ఫిల్మ్ భవన్ లో రెండు రోజుల పాటు తెలంగాణా రాష్ట్ర స్థాయిలో జరుగుచున్న శ్రీ అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా శిబిర ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శ్రీమాతా, శ్రీ మహర్షి అరవిందుల స్ఫూర్తితో గత 29 సంవత్సరాల క్రితం తాను కరీంనగర్ లో పారమిత విద్యా సంస్థలను ప్రారంభించానని, సృజనాత్మకతతో కూడిన ఆధ్యాత్మిక, సామాజిక విద్యను అందించాలన్న ప్రధాన ధ్యేయంతో ప్రారంభించినట్లుగా పేర్కొన్నారు. విజ్ఞాన, వికాసానికి విద్యావిధానం తొడ్పాటు నందించాలని, విద్యార్థికి సంపూర్ణంగా దోహదం చేసే విద్యను అందించాలన్న ధ్యేయంతో తాము పనిచేస్తున్నట్లు వివరించారు. అభ్యుదయానికి, విధ్వంసానికి తేడా వుందని, చెబుతూ, మహర్షి అరవిందుల జీవితం ఆదర్శ మైనదని, పూర్ణ యోగం, ధ్యానమార్గం విశిష్టమైనదని నొక్కి చెబుతూ, కరీంనగర్ లో శ్రీ అరవింద సోసైటీ కార్యకలాపాల విస్తరణకు తమ వంతుగా సహకరిస్తానని హామి ఇచ్చారు. శ్రీ అరవింద సోసైటీకి తమ సంస్థ సభ్యత్వం తీసుకోవడానికై 25 వేల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ యోగా ప్రాంతీయ సాధన శిబిరంలో కరీంనగర్ పట్టణంలోని అరవింద సోసైటీ సభ్యులే కాకుండా, హైదరాబాదు , హనుమకొండ, , గడ్డిపల్లి, సిద్దిపేట, గడ్కోల్ , వేల్పూర్ కేంద్రములకు చెందిన శ్రీ అరబిందో సోసైటీల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. దాదాపు 100మందికి పైగా సభ్యులు హాజరయ్యారు. శ్రీ మాత అరవిందుల అపారమైన కృపను పొందడానికి, శ్రీ అరబిందో దర్శణం, పూర్ణ యోగం, ధ్యాన మార్గం మొదలగు విషయాల అవగాహనకు ఇట్టి శిబిరం, ఒక లక్ష్య సాధన కేంద్రంగా ఉపయోగపడుతుందని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల అరవిందో సోసైటీల రథసారథి ములుగు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మహర్షి



శ్రీ అరవిందుల తెలుగు వ్యాఖ్యానంతో గ్రాఫిక్స్ పై రూపొందించిన డాక్యుమెంటరీని తొలిసారి కరీంనగర్ వేదికగా ప్రదర్శించారు. కరీంనగర్ లో గత యాబై ఏళ్ళ నుండి శ్రీ అరవిందో సోసైటీ పని చేస్తున్నదని సంస్థ కార్య దర్శి ఉప్పల రామేశం ప్రారంభ సమావేశంలో పేర్కొన్నారు. అఖండ భారత్ నిర్మాణం మహర్షి అరవిందుల ప్రధాన ధ్యే యమని, స్వాంతంత్ర్య సముపార్జనలో పోరాడారని, భారతీయ వేదాలు, ఉపనిషత్తులు చదివి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని వారు వడబోసి పలు రచనలు చేశారని, శ్రీమాత సహకారంతో ఆరవిందాశ్రమాన్ని స్థాపించి, ఆధ్యాత్మిక, జ్ఞాన , ధ్యాన యోగాల్ని ఆ సోసైటీల ద్వారా విశ్వ సమాజానికి అందించబడుతోందని శ్రీ అరవింద దివ్యజ్ఞాన ప్రధాన ఉపన్యాసకులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వరంగల్ కు చెందిన వరిగొండ కాంతారావు అన్నారు. బ్రిటిష్ వారి బెంగాల్ విభజనను శ్రీ అరవిందులు వ్యతిరేకించారని అన్నారు. ప్రారంభోత్సవ సమావేశానికి ప్రముఖ ఇంజినీర్, కరీంనగర్ అరవింద సోసైటీ అధ్యక్షులు కోల అన్నారెడ్డి అధ్యక్షత వహించారు. నగరంలో సోసైటీ భవన నిర్మాణానికి, స్థల సేకరణకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెప్పారు. ఈ సమావేశంలో అరవిందో సోసైటీ బాధ్యులు ఉప్పుల రామేశం, సబ్బని లక్ష్మీనారాయణ, సావిత్రి నవల పరిశోధకులు డా.కైరిక దేవారావు, డా.కాసం నీలిమ, కోల పవిత్ర, బొజ్జ రాజు, డా. జె. ఉమామహేశ్వరి, కోల లావణ్య, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహనరెడ్డి, సాహితీ వేత్తలు డా. సంకేపల్లినాగేంద్ర శర్మ, వేములవాడ ఆర్యవైశ్య సత్ర అధ్యక్షులు భుస్సా శ్రీనివాస్, పెద్దపల్లి అరోబిందో పాఠశాల నిర్వాహకులు రమణా రావు, విహెచ్పి నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

## ముత్తారం తాసిల్దార్ కు ముదిరాజ్ కులస్తుల వినతిపత్రం

**ముత్తారం జున్ ,15 (ప్రజా జ్యోతి)**
ముత్తారం గ్రామంలోని చెరువు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ముత్తారం తాసిల్దార్ సుమన్ కు ముత్తారం గ్రామ ముదిరాజ్ కుల సంఘం సభ్యులు శనివారం రోజు వినతి పత్రం అందజేశారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు మాట్లాడుతూ తమ సొసైటీ పరిధిలో గల ముత్తారం ఊరకుంట చెరువు 36 ఎకరాల విస్తీర్ణంలో గల భూమిని కొంతమంది గ్రామానికి చెందిన నాయకులు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని జెసిబి ల ద్వారా తీసి అదే చెరువు శిఖంలో పోస్తున్నారు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారు తెలిపారు దీనిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కువిజ్ఞప్తి చేశారు..



## తెలంగాణ సాంస్కృతి సారధి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

**ముత్తారం జూన్ 15, (ప్రజాజ్యోతి)**
మండలంలో శనివారం రోజు మచ్చుపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఆధ్వర్యంలో బడిబాట అవగాహన కార్యక్రమం నిర్వహించరు. బడి మనది బాధ్యత మనది మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య పై తల్లిదండ్రులకు



విద్యార్థులకు అవగాహన చేశారు మరియు గ్రామాలలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత పాటించాలని కళాకారులు పాటల రూపంలో అవగాహన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల మల్లేష్ గౌడ్ బుర్ర శంకర్ గౌడ్ ఏదినూరి పద్మ జనగామ రాజనర్సు నరేంద్ర రాజన్న దీకొండ శ్రావణ్ కన్నూరి రేణుక పల్లి లత కళాకారులు పాల్గొన్నారు.

# కమాందున్నీ కఠినంగా శిక్షించాలి

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్**

**రామగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుని బహిరంగంగా ఉరితీయాలని. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునర్వృతం కాకుండా కఠిన శిక్షలు అమలు పరచాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన చిన్నారులపై, మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో నిత్యం మహిళలపై ఇలాంటి సంఘటనలు జరుగుతుండడం బాధాకరమన్నారు . కామంతో కళ్ళు మూసుపకుపోయి వయసుతో సంబంధం లేకుండా అత్యాచారలకు పాల్పడడమే కాకుండా హతమార్చడం మానవజాతికే అవమానమన్నారు. మానభంగాలకు. పాల్పడే వారికి పక్క దేశాల వలే కఠిన చట్టాలను మన దేశంలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

## డ్రగ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కేమిస్ట్ డ్రాగిస్ట్ సభ్యులు

**రామగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :**



పెద్దపెల్లి జిల్లా(డి ఐ ) డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పి శ్రవణ్ కుమార్ ను శనివారం జిల్లాలోని కెమిస్ట్ డ్రాగిస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్, ఉపాధ్యాషులు బొద్దుల జెగదిశ్వర్ రామగిరి మండలం తరుపున అధ్యక్షులు బాపు సూచన మేరకు కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కిరణ్ సీనియర్ సభ్యులు, మిగతా మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు**

**జమ్మికుంట,జూన్15( ప్రజా జ్యోతి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు గారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. అనాధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పనులు పంపిణీ చేశారు..ఆయన ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆయన కోరారు. ఉపముఖ్యమంత్రి కాకుండా ఇంకా ఉన్నత స్థాయి పదవులు చేకూరాలని అన్నారు...ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్, ఎండి రంజాన్, యాట్ల అశోక్, దొడ్డే నవీన్,సతీష్ రెడ్డి, అశోక్, సంపత్, ఉడుత వెంకటేష్, మహేష్ ,అంజిరెడ్డి, అఫ్రోజ్, రోమాల రాజు కుమార్, మైస సురేష్, ఫయాజ్, సల్లు బాబా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

